క్లుప్తంగా

భారీ అన్నసమారాధన



వినాయక ఆలయం వద్ద నిర్వహిస్తున్న అన్న సమారాధన

మారేడుమిల్లి: మండలంలోని వేటుకూరు, పందిరిమామిడికోట, గుర్తేడు, సున్నంపాడు తదితర గ్రామాల్లో వినాయక ఉత్సవాలు ఘనంగా జరిగాయి. స్థానిక వినాయక ఆలయం వద్ద వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బలుసుమిల్లి వెంకట్రావు (చంటి), సురేష్‌బాబు, గ్రామస్తుల ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం సాయంత్రం భారీ ఊరేగింపుతో వినాయకుని విగ్రహాన్ని పాములేరు కాలువలో నిమజ్జనం చేశారు.

చట్టాలపై అవగాహన అవసరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రసన్నకుమారి

చింతపల్లి: మానవహక్కులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పీపుల్స్ యాక్షన్ ఫర్ రూరల్ అవేకనింగ్ (పారా) స్వచ్ఛంద సంస్థ సభ్యురాలు ప్రసన్నకుమారి అన్నారు. మండల కేంద్రంలో (పారా) స్వచ్ఛంద సంస్థ వార్షికోత్సవ సందర్భంగా సోమవారం విద్యార్థులకు బాల్య వివాహాలు, మానవ హక్కులు ,చట్టాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ చట్టాలు, హక్కులు అవసర సమయంలో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. జిల్లాలో 58 పాఠశాలల్లో విద్యార్థుల అవగాహన కల్పిస్తున్నమన్నారు. సంస్థ సభ్యుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి ప్రత్యేక చర్యలు



మాట్లాడుతున్న ఎంపీటీసీ పద్మ

డుంబ్రిగుడ: మండలంలోని అరమ పంచాయతీ కేంద్రంలో జెడ్పీ నిధులు రూ.5లక్షలతో అరమ పంచాయతీ కేంద్రంలో డ్రైనేజీ నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అరమ పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు దలపతి పద్మ అన్నారు. ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎంతో చొరవ చూపిస్తుందన్నారు. గిరిజన గ్రామాల్లో అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యపడుతుందన్నారు. డ్రైనేజీ కాలువలను నిర్మాణం చేసేందుకు త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. నాయకులు తుమ్‌నాథ్, పరుశురాం తదితరులున్నారు.

మండల సమావేశం రేపు

అడ్డతీగల: మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఎం.రంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ బొడ్డపాటి రాఘవ అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వెల్లడించడంతో పాటు వివిధ సమస్యలపై చర్చించనున్నామన్నారు. అన్ని శాఖలకు చెందిన మండలస్థాయి అధికారులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి

చింతూరు: ఆదివాసీ గ్రామ పూజార్లకు ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సోడె మురళి కోరారు. చింతూరులో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదిమ తెగల సంస్కృతి, సంప్రదాయాలు దేశానికే గర్వకారణమని, వీటి పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. గిరిజనుల సంప్రదాయ రేలపండుగను నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా కోయభాష సాహిత్యం పుస్తకాలు ఆవిష్కరిస్తున్నామన్నారు. సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, చందు, విద్యాసాగర్, ప్రకాష్ పాల్గొన్నారు.

దశాబ్దాల కల.. సాకారమైన వేళ

- వర్షంలోనూ శరవేగంగా కొనసాగుతున్న పనులు
- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చొరవతో వంతెనలు
- ఆనందంలో గిరిజనులు

అనంతగిరి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మన్యంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న పనులు పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నాయి. దశాబ్దాల గిరిజనుల కలలు సాకారమవుతున్నాయి.. ఇందుకు నిదర్శనం అనంతగిరి మండలంలోని గోస్తనీపై జీలుగులపాడు, సారవానిపాలెం వంతెనలు...వర్షాకాలం అయితే ఆయా గ్రామాలకు చేరుకునేందుకు గిరిజనులు పడే వేదన వర్ణించలేం.. గోస్తనదిని దాటాలంటే ప్రాణాలతో చెలగాటం అడాల్సిందే. గోస్తనీ నది ప్రవాహం అధికంగా ఉంటే ఆయా గ్రామాలకే గిరిజనులు నదిప్రవాహం తగ్గే వరకు ఇళ్లకే పరిమితమైయ్యావారు.. తప్పనిసరి పరిస్థితిల్లో ప్రాణాలనుపణంగా పెట్టి దాటేవారు.అదంతా గతం...వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక మన్యంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పలు ప్రాంతాల్లో వంతెనలు లేక గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ స్వయంగా పరిశీలించారు. సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గిరిజనుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఫలితంగా జగనన్న ప్రభుత్వం స్పందించి, వంతెనల ఎస్‌సీపీ గ్రాంటులో రెండు వంతెనలకు నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం గోస్తనీ నదిపై పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నిధుల మంజూరు

సారవానిపాలెం 2 కోట్లు, జీలుగులపాడు 2.2 కోట్లతో వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సారవానిపాలెం వంతెన నిర్మాణం పూర్తయితే సుమారు 10 గ్రామాల గిరిజనులకు మేలు జరుగుతుంది. జీలుగుడులపాడు వంతెన పూర్తయితే విజయనగరం, అల్లూరి రెండు జిల్లాల్లో సుమారు 50 గ్రామాలకు మేలు జరుగుతుంది.



శ్లాబ్ పూర్తయినా సారవానిపాలెం వంతెన

అభివృద్ధికి పెద్దపీట



నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లోనూ అభివృద్ధి పనులు చేస్తున్నాం. గిరిజనుల సంక్షేమంతో పాటు అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేసింది. నిధులు మంజూరు చేస్తోంది. శివారు ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరుగుతోంది. గిరిజనుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నాం.

– చెట్టి పాల్గుణ, అరకు ఎమ్మెల్యే

త్వరితగతిన పనులు పూర్తి

గోస్తనీ నదిపై సారవానిపాలెం, జీలుగులపాడు రెండు వంతెనల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే శ్లాబ్ స్థాయిలో పనులు పూర్తి చేశాం.వర్షాలు కురుస్తున్నా పనులు జరిగేలా చర్యలు తీసుకున్నాం. ప్రజలకు ఆటంకం లేకుండా చూస్తున్నాం. త్వరితగతిన వంతెన అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నాం.

– గణేష్, ఏఈ, ట్రైబల్ వెల్ఫేర్, అనంతగిరి

1న యూటీఎఫ్ స్వర్ణోత్సవాలు

గంగవరం : విజయవాడలో అక్టోబర్ 1న నిర్వహించే యూటీఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలకు రాష్ట్ర వ్యాప్తంగా యూటీఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు తరలిరావాలని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవాల సందర్భంగా విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యలపై అధ్యయనం కోసం రాష్ట్రంలో ఇచ్ఛాపురం నుంచి విజయవాడకు ఒకటి, అనంతపురం జిల్లా హిందూపురం నుంచి విజయవాడ వరకు మరొకటి ప్రచార జాతాలు పర్యటిస్తున్నాయన్నారు. అనంతరం యూటీఎఫ్ స్వర్ణోత్సవాల లోగోను ఆయన, యూటీఎఫ్ పతాకాన్ని మండల గౌరవ అధ్యక్షుడు ఎంఎస్ సాయిబాబా ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్షుడు వై.విల్సన్‌బాబు, ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు, జిల్లా కోశాధికారి కృష్ణ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.రఘుబాబు, రాంబాబు దొర, జిల్లా కార్యదర్శులు రుక్మిణిదేవి, బొజ్జి దొర, వెంకన్న దొర, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల సంబరాలు

ముంచంగిపుట్టు: విశాఖ ఉమ్మడి జిల్లాల జెడ్పీ చైర్‌పర్సన్‌గా జల్లిపల్లి సుభద్ర బాధ్యతలు స్వీకరించి రెండు ఏళ్ల పూర్తయిన సందర్భంగా మండల వైఎస్సార్‌సీపీ నేతలు సంబరాలు నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ పార్టీ కోసం శ్రమించే వారికి ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసేందుకు రాష్ట్ర ప్రజాలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, సర్పంచ్ భాగ్యవతి, నాయకులు మత్స్యలింగం, కొండలరావు, గాసిరావు, అప్పారావు, జయదేవ్, అర్జున్, దాసు, రాంప్రసాద్, తిరుపతి, సురేష్, పులిరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ముంచంగిపుట్టులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

అందరి సహకారంతో మరింత అభివృద్ధి

అనంతగిరి: అందరి సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని, ఎంపీపీ శెట్టి నీలవేణి అన్నారు. ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించి, రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలోని సోమవారం ఎంపీడీవో కుమార్, సిబ్బందితో కలిసి ఎంపీపీ శెట్టి నీలవేణిని, కో–ఆప్షన్ సభ్యుడు మదీనాను శాలువతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ శెట్టి నీలవేణి మాట్లాడుతూ అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. సర్పంచ్ సింహాద్రి, ఎంపీటీసీ అశోక్, నాయకులు కృష్ణమూర్తి, శ్రీను, ఉపాధ్యాయుడు ప్రసాద్, ఏవో లక్ష్మీనారయణ, తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీ శెట్టి నీలవేణికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీడీవో కుమార్, సిబ్బంది

సమస్యల పరిష్కారానికి కృషి

జి.మాడుగుల: మండలంలో బొయితిలి పంచాయతీ సారాపల్లి, వనుకూరు గ్రామాల్లో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు సోమవారం పర్యటించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వనుకూరు గ్రామంలో పాఠశాలను సందర్శించి, విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరిశీలించారు. జగనన్న విద్యా కానుక, మధ్యాహ్న భోజనం అమలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సారిపల్లి గ్రామంలోని రోడ్డు, పాఠశాల కోసం స్థానికులు విన్నవించారు. ఆయన మాట్లాడుతూ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.కోడిమామిడి గెడ్డపై వంతెన నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభించనున్నట్టు చెప్పారు. వంతెన పనులు పూర్తికాగానే మిగిలిన గ్రామాలకు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతాయన్నారు. కోడిమామిడి గెడ్డపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సీఎం జగన్‌కు గ్రామస్తుల తరఫున ఆయన కృజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు సోమలింగం తదితరలు పాల్గొన్నారు.



సారాపల్లిలో గ్రామస్తులతో మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు విశ్వేశ్వరరాజు

అంగన్‌వాడీ కార్యకర్తల ధర్నా

అరకులోయటౌన్/ముంచంగిపుట్టు/చింతూరు: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సోమవారం అరకులోయ, ముంచంగిపుట్టు, చింతూరు ప్రాంతాల్లో ధర్నా చేశారు. సీపీఎం, సీఐటీయూ, ఐద్వా సంఘం నాయకులు అప్పలనర్స, జయ, వెంకట్, తదితరులు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్, ఇతర అధికారులకు వినతిపత్రం అందజేశారు. నాగమ్మ, భగత్‌రామ్, వెంకటలక్ష్మి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



అరకులోయ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఉషారాణి



డుంబ్రిగుడలో సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బాక ఈశ్వరి



చింతపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ అనూషదేవి

అరకులోయటౌన్: మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి పథకాలు వర్తింపజేయాలని ఎంపీపీ రంజపల్లి ఉషారాణి అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ ఉషారాణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారిని ప్రజాప్రతినిధులు, అధికారులు గుర్తించి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు గుర్తించి, అధికారుల సమన్వయంతో పనిచేయాలన్నారు. బొండాం పంచాయతీ పరిధిలో నకిలీ ధ్రువపత్రాలతో ముగ్గురు సచివాలయాల్లో, ఇద్దరు పోలీస్ శాఖలో పనిచేస్తున్నట్టు, విచారణ చేయాలని ఎంపీడీవోకు బొండాం సర్పంచ్ దురియా భాస్కర్‌రావు ఫిర్యాదు చేశారు. మారుమూల లోతేరు, బస్కీకి గతంలో ఆర్టీసీ బస్సు సర్వీసు ఉండేదని, ప్రస్తుతం నిలిపివేయడంతో స్థానికులు ఆటోలు, జీపులతో ప్రమాదకర ప్రయాణాలను ఆశ్రయించాల్సి వస్తోందని, తక్షణమే బస్ సర్వీసులు పునరుద్ధరించాలని ఎంపీటీసీ దురియా ఆనంద్‌కుమార్ ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, ఉన్నతాధికారులకు నివేదించి, బస్ సర్వీసులు పునరుద్ధరిస్తామన్నారు. ప్రజాప్రతినిధుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఎక్సైజ్ అధికారుల తీరుపై మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్ సభలో ప్రస్తావించారు. దీనిపై స్పందించిన ఎంపీడీఓ నగేష్ ఈ విషయమై తీర్మాణం చేసి, జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎల్.బి.భీమరాజు, ఎంపీటీసీలు సొనాయి లక్ష్మీ, ఎస్.శత్రుఘ్న, కిల్లో కుమారి, స్వాభి రామచందూర్, సర్పంచ్‌లు ఉపేంద్ర, బూర్జ బొజ్జు, ఎంపీడీవో నగేష్, ఏటీడబ్ల్యూవో మల్లికార్జునరావు, ఎంఈవో వంతాల త్రినాథరావు, డీటీ దొన్ను, ఈవోపీఆర్‌డి ఎల్.వెంకటరావు, సీడీపీవో శారద, ఈఓలు రాజ్‌కుమార్, శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ ఏఈ కృష్ణారావు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాడు–నేడు పనులను వేగవంతం చేయాలి

డుంబ్రిగుడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న నాడు–నేడు పనులను వేగవంతం చేయాలని ఎంపీపీ బాక ఈశ్వరి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బాక ఈశ్వరి అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సరిహద్దు సమస్యలను పరిష్కరించడంలో అటవీశాఖ, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చేయడం సరికాదని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. పలు ప్రాంతాల్లో ప్రభుత్వ భవనాల పనుల్లో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే పూర్తి చేసే విధంగా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, వైస్ ఎంపీపీలు శెట్టి ఆనందరావు, ఎంపీడీవో ఉషారాణి, తహసీల్దార్ నాగమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

చింతపల్లిరూరల్: మండలంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం, జల్‌జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలని ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, మండల స్థాయి ఇంజినీరింగ్ అధికారులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పనులు వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని జరుగుతున్న పనులకు సంబంధించిన వివరాల సమాచారన్ని సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు సంబంధిత శాఖాధికారులు తెలియజేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై అలా లేకుండా చూసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు జరిగిన సమావేశాలకు గైర్హాజరైన గిరిజన సంక్షేమ శాఖాధికారుల వివరాలను కలెక్టర్ సుమిత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎంపీడీవో ఆశాజ్యోతి, వైస్ ఎంపీపీ వెంగళరావు, ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం



సతకంపట్టులో గణనాథుని ఊరేగింపులో యువత సందడి



వేలంపాటలో దక్కించుకున్న లడ్డూను సన్యాసమ్మకు అందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

హుకుంపేట: మండల కేంద్రంలోని సతకంపట్టు వీధి దాలిగుమ్మడిలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇక్కడి మండపంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని డప్పు వాయిద్యాల నడుమ సోమవారం భారీ ఊరేగింపు నిర్వహించారు. యువత, చిన్నారులు థింసా నృత్యాలతో సందడి చేశారు. గణనాథున్ని సమీపంలోని గెడ్డలో నిమజ్జనం చేశారు.

ఉత్సాహంగా వినాయక లడ్డూ వేలం

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం ఊరేగింపు ఘనంగా జరిగింది. వినాయకుడి వద్ద 5 రోజులు భక్తుశ్రద్ధలతో పూజలు నిర్వహించిన 24 కేజీల లడ్డు వేలం పాట ఉత్సాహంగా జరిగింది. రూ.13,121 కిల్లో సన్యసమ్మ లడ్డు ప్రసాదం దక్కించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఉదయ్, గణపతి, సతీష్, గణేష్, కృష్ణ, సురేష్, శంకర్, జనార్ధన్‌లు సన్యాసమ్మ ఇంటికి వెళ్లి లడ్డు ప్రసాదం అందించారు. సుజనకోట గ్రామ సమీపంలో మత్స్య గెడ్డలో వినాయక నిమజ్జనోత్సవం నిర్వహించారు.

కూనవరం: మండల కేంద్రంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా స్టార్ గణేష్ యూత్ కన్వీనర్ నందికొండ వెంకన్నను సోమవారం గ్రామస్తులు, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చూచిరేవుల గూడెం సర్పంచ్ తెల్లం నిరోషా, ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జా విజయ మాట్లాడుతూ నందికొండ వెంకన్న సేవలు అభినందనీయం అన్నారు. ఏటా గణేష్ ఉత్సవాల సందర్భంగా అధికారులు, గ్రామపెద్దలను సన్మానిస్తామన్నారు. ఇందులో భాగంగా గత 24 ఏళ్లుగా వినాయక చవితి సందర్భాన్ని పురస్కరించుకొని వెంకన్న సొంత ఖర్చులతో గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనను కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సత్యనారాయణ, సత్తిపండు, లక్ష్మణరావు,



కూనవరంలో విగ్రహ దాత వెంకన్న దంపతులను సన్మానిస్తున్న గ్రామస్తులు

ముమ్మరంగా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే



గంగవరంలో జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ భావన



దోనెలపాలెంలో వృద్ధురాలికి బీపీ పరీక్ష చేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీ సుష్మ

జి.మాడుగుల: మండలంలో పలు సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమం ముమ్మరంగా జరిగింది. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బందవీధి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శశికాంత్ ఆధ్వర్యంలో సర్వే జరిగింది. ఇందులో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి బీపీ, సుగర్, మలేరియా, కంటి పరీక్షలు చేశారు. ఆశ్రమ పాఠశాలలో బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కుంబిడిసింగి పంచాయతీ కె.కోడాపల్లి, పాలమామిడి, సొలభం–2 సచివాలయాల పరిధిలో సర్వే చేసి, ఆరోగ్య పరీక్షలు వైద్య సిబ్బంది నిర్వహించారు. ఎంపీహెచ్‌ఈవో ఎస్.ప్రకాష్, ఏఎన్ఎం రమణమ్మ, వైద్య సిబ్బంది కొత్తందొర, శాంతి పాల్గొన్నారు.

గంగవరం : స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ భావన ఆధ్వర్యంలో లక్కొండ, గంగవరం గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా పాతగంగవరం గ్రామంలో సోమవారం సాయంత్రం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారి భావన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. ఏఎన్ఎం సుబ్బలక్ష్మి, ఆశా వర్కర్ మార్తమ్మ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని పలు లోతట్టు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేలు సోమవారం ముమ్మరంగా జరిగాయి. గడుఓకుర్తి పంచాయతీ దోనెలపాలెంలో ఏఎన్ఎం కృష్ణవేణి, ఎంఎల్‌హెచ్‌పీ సుష్మ, ఆశా కార్యకర్త దేవి, వలంటీర్‌లు వరలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు. పలువురికి బీపీ, సుగర్, థైరాయిడ్, ఇరువురికి జ్వర పరీక్షలు చేశారు. కింద్ర పంచాయతీలోని అనంతగిరిలో జరిగిన జేఏఎస్ కార్యక్రమంలో ఏఎన్ఎం వెంకటలక్ష్మి, రెండో ఏఎన్ఎం వరహాలు, ఆశ చంటమ్మ, వలంటీర్లు గంగమ్మ, ఝాన్సీ, విజయకుమారిలు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని అంతాడలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను సోమవారం నిర్వహించారు. వైద్య సిబ్బంది, వలంటీర్లు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి బీపీ, సుగర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ అంతాడలో అక్టోబర్ 3న, బూదరాళ్లలో 4వ తేదీన వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ప్రత్యేక వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహిస్తారని, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీడీవో ఆధ్వర్యంలో ఒక టీమ్, తహసీల్దార్ ఆధ్వర్యంలో మరో బృందాన్ని ఏర్పాటు చేశారు.



బందవీధిలో బాలికలకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి డాక్టర్ శశికాంత్



అంతాడలో వైద్య పరీక్ష చేస్తున్న సిబ్బంది

ఉక్కు ప్రైవేటీకరణ తగదు



ర్యాలీలోని మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు లోకనాథం

అనంతగిరి: ఉత్తరాంధ్రలోని జిల్లాలను కలుపుకుంటూ ఈనెల 20 నుంచి 29వ తేదీ వరకు సీపీఎం ఆధ్వర్యంలోని ఉక్కు రక్షణ యాత్రను చేపట్టారు. ఈ మేరకు సోమవారం అనంతగిరి మీదుగా అరకులోయ వరకు చేపడుతున్న యాత్రకు, సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు లోకనాథం మాట్లాడుతూ విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ యోచనను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన అందిస్తోందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గంగరాజు, టోకూరు సర్పంచ్ మోస్య, నాయకుడు నాగులు తదితరులు పాల్గొన్నారు.

30 నుంచి శౌర్య జాగరణ యాత్ర

గంగవరం : విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సౌర్య జాగరణ యాత్ర రథోత్సవాన్ని ఈనెల 30 నుంచి అక్టోబర్ 14వ తేదీ వరకు గిరిజన గ్రామాల్లో నిర్వహించనున్నట్టు వీహెచ్‌పీ కార్యదర్శి జిల్లా చిక్కాల సత్యనారాయణ తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మండలాల గిరిజన గ్రామాల్లో నిర్వహించనున్న జాగరణ యాత్రలో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తామన్నారు. దేవీపట్నం మండలంలో శౌర్య యాత్ర బయలుదేరి రంపచోడవరం మండలం రామన్నపాలెం , ఉట్ల, నెల్లిపూడి చిన్న గార్లపాడు, గంగవరం, కుసుమరాయి, ఎటిపల్లి, వై.రామవరం రాజవొమ్మంగి గిరిజన గ్రామాల్లో సాగుతుందన్నారు. వీహెచ్‌సీ జిల్లా ప్రతినిధులు భావనారాయణ నాగేశ్వరరావు, శేషాచార్యులు, ప్రసాద్ తదితరులున్నారు.